రాగం: కాపి

తాళం: ఖండ చాపు

లాలనుచు నూచేరు లలనలిరుగడల
బాలగండవర గోపాల నినుచాల

౧. మలయమారుతగతులు మాటికిచెలంగ
పలుకు కపురపుతావి పైపైమెలంగ
పలుగానలహరి ఇంపుల రాల్గరంగ
బలసి వినువారి చెవి బడలిక దొలంగ

౨. లలనాజనాపాంగ లలితసుమచాప
జలజలోచనదేవ సద్గుణకలాప
తలపులోపలమెలగు తత్వప్రదీప
భళిరగండవరేశ పరమాత్మరూప